విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 03 మార్చి 2024 | 8పేజీలు

ఇంటర్, 10వ తరగతుల విద్యార్థులకు పరీక్షల సమయం

పది నిమిషాల గ్రేస్ పీరియడ్ అమలుచేయాలి

– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర – తిరుపతి : ఇంటర్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక నిమిషం గ్రేస్ పీరియడ్ తొలగించి పదినిమిషాల గ్రేస్ పీరియడ్ ను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న దూర ప్రాంత విద్యార్థులకు పల్లె ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేనందు వలన, ఆటో సౌకర్యం సమయానికి అందుబాటులో లేనందువలన, పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం వలన, ఇతరతా కారణాల వలన ఇంటర్ పదవ తరగతి విద్యార్థులు పరీక్ష సమయానికి రాలేకపోతున్నారు. ఒక్క నిమిషం నిబంధన ఉండడం వలన విద్యార్థులకు పరీక్ష హాలుకు వచ్చి వెను తిరిగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక్క నిమిషం నిబంధనను తొలగించి పదినిమిషాల నిమిషాల గ్రేస్

2లో

విహార యాత్రలో విషాదం

- మహాబలిపురం బీచ్‌లో ముగ్గురు విద్యార్థులు గల్లంతు

విశాలాంధ్ర – పలమనేరు:

తమిళనాడులోని మహాబలిపురం బీచ్ లో ముగ్గురు పలమనేరు ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు గల్లంతుఅయిన సంఘటన శనివారం చోటుచేసుకున్నట్లు సమాచారం.

2లో

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

– అధికారులకు తిరుపతి కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: రానున్న వేసవి మాసాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని విభాగాల ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి శ ఆదేశించారు. తాగునీటి సమస్యలు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం, ఫేజ్ –3 రీ సర్వే, ఇనామ్ – ఫ్రీ హోల్డ్ ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇళ్ళు, ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పనితీరు, కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలు, వైద్య ఆరోగ్య శాఖ సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష, సంతృప్త స్థాయిలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్, పరిశ్రమలకు భూ కేటాయింపు పెండింగ్ అంశాలు, ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఏర్పాటు పురోగతి, ధాన్యం సేకరణ అంశాలపై సంబంధిత కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో శనివారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయం విజయవాడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశంచేశారు.

2లో

--- నేటి నుంచి ---

ముక్కంటి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఈ నెల 3వ తేదీ ఆదివారం నుంచి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. 3న భక్తకన్నప్ప ధ్వజారో హణం, 4న శ్రీకాళహస్తీశ్వరస్వామి ధ్వజారోహణం, 5న 2వ తిరునాళ్లు, 6న మూడవ తిరునాళ్లు, 7న నాలుగవ తిరునాళ్లు, 8న మహాశివరాత్రి, 9న ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 10న ఆది దంపతుల కల్యాణం, 11న సభాపతి కల్యాణం, 12న కైలాసగిరి ప్రదక్షిణ, 13న ధ్వజావరోహణం, 14న పల్లకీసేవ, 15న ఏకాంతసేవ, 16న శాంతి అభిషేకం నిర్వహించనున్నారు. ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇప్పటికే తిరుపతి కలెక్టరు డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం రాజగోపురం వెనుక వైపున కళా ప్రాంగణం సిద్ధమైంది. స్వామి అమ్మవార్ల సేవలకు ఆలయ అధికారులు వాహనాలు సిద్ధం చేశారు.

శ్రీవారి సేవకు

యువకులు ముందుకురావాలి

ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ దర్శనం

సేవా టికెట్లు పొందిన భక్తులకు వసతి

శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలు తగ్గించలేం : డయల్ యువర్ ఈవోలో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర –తిరుమల కల్చరల్ : శ్రీవారి సేవకు యువకులు ముందుకురావాలని క్యూ లైన్లు, శ్రీవారి ఆలయంలో భక్తులకు సేవలందించేందుకు ముందుకు రావాలని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ చేపట్టిన అనేక కార్యక్రమాలతో పాటు ధార్మిక మరియు ఎస్వీబిసి కార్యక్రమాలు బాగున్నాయని భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు. తిరుమల అన్నమయ్య భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు. 1. వెంకటేశ్వర రావు – హైదరాబాద్ ప్రశ్న : శ్రీవారి సేవకుల వయస్సు 60 సంవత్సరాల పుండి 65 సంవత్సరాలు చేయండి. ఈవో : ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుంటారు, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలందించడానికి 60 సంవత్సరాలలోపు వారైతే బాగా సేవలందిస్తారు. 2. రామలక్ష్మీ – నంద్యాల. ప్రశ్న : శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రెండే ఇస్తున్నారు. ప్రతి భక్తుడికి 10 ఇచ్చేలా చర్యలు తీసుకొండి, ఈవో : శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి ఒక ఉచిత లడ్డూ

2లో

గ్రేస్ పీరియడ్ అమలుచేయాలి

(మొదటి పేజీ తరువాయి) పీరియడ్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పక్క రాష్ట్రమైనటువంటి తెలంగాణలో ఇంటర్ విద్యార్థిని సమయానికి హాజరుకాక పరీక్ష రాయకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడడంతో స్పందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం 10 నిమిషాల నిబంధనను అమలు చేసింది కావున మన రాష్ట్రంలో కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి వెంటనే పది నిమిషాల గ్రేస్ పీరియడ్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, వల్లం రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ నగర అధ్యక్షులు హరికృష్ణ, ఓం రాజ్ సుబ్రహ్మణ్యం,సుదర్శన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు ముందుకురావాలి

(మొదటి పేజీ తరువాయి) అందిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి తదితర పర్వదినాల్లో తప్ప, మిగిలిన సమయంలో భక్తులు కావాలసినన్ని లడ్డూలు పొందవచ్చు. 3. వెంకటేష్ – హైదరాబాద్ప్రశ్న: శ్రీవారి లడ్డూ పరిమాణం తగ్గింది. రేటు తగ్గించండి. ఈవో : లడ్డూ బరువు, పరిమాణం తగ్గలేదు, రేటు తగ్గించడానికి అవకాశం లేదు. 4. నాగేశ్వరరావు – హైదరాబాద్ ప్రశ్న : మా స్నేహితులు ఇటీవల అమెరికా నుండి శ్రీవారి దర్శనానికి వచ్చారు. దర్శనానంతనం తిరుమలలోని టీటీడీ బుక్ స్టాల్‌లో రూ. 111/- విలువ గల ఒక గోవింద నామాల పుస్తకాన్ని అడిగితే, అక్కడ సిబ్బంది బలవంతంగా ఒక్కొక్కటి రూ. 150/- వంతున రెండు పుస్తకాలు ఇచ్చారు. ఈవో : దీనిపై పరిశీలించి విధులలో ఉన్న సిబ్బందిపై చర్య లు తీసుకుంటాం. 4. ధనంజయ – చెన్నై ప్రశ్న : ఫిబ్రవరి 24న తిరుపతి జన్మదిన వేడుకలు చాలా అద్భుతంగా నిర్వహించారు. టీటీడీలోని అన్ని కార్యలయాల్లో శ్రీ భగవత్ రామానుజచార్యులు ఫోటో పెట్టండి. ఈవో : ప్రస్తుతం శ్రీవారు, శ్రీ పద్మావతి అమ్మవారి ఫోటోలు మాత్రమే ఉంటాయి. మీ సలహాన్ని ఆగమ సలహా మండలికి విన్నవిస్తామన్నారు.

విహార యాత్రలో విషాదం

(మొదటి పేజీ తరువాయి) గల్లంతైన ముగ్గురు పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెటర్నరీ డిగ్రీ కోర్సు ఫైనల్ ఇయర్ చేస్తున్న విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు. నిన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జిల్లా జాబ్ మేళా నిర్వహించడంతో సెలవు కావడంతో తమిళనాడుకు 18 మంది విద్యార్థిని విద్యార్థుల బృందం టూర్ కు వెళ్లినట్లు తెలుస్తోంది. బంగారుపాలెం మండలం కేసీ కండ్రిగ కు చెందిన మౌనిష్, విజయ్, ఈ సదుం మండలం పులిచెర్ల కు చెందిన ప్రభు ముగ్గురు విద్యార్థులు సముద్ర స్నానానికి సముద్రంలోకి వెళ్లి గల్లంతు అయినట్లు తోటి విద్యార్థులు చెబుతున్నారు. విజయ్ అనే విద్యార్థి మృతదేహాన్ని వెలికి తీయగా మరో ఇద్దరు విద్యార్థుల ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు చేపట్టారు. మృతి చెందిన విజయ్ సొంత గ్రామం బంగారుపాళ్యం మండలం కేసీ కండ్రిగ లో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా వారు విహార యాత్రకు వెళ్లిన నేపథ్యంలో కళాశాల వారికి ఎటువంటి సమాచారం లేదని వారు వ్యక్తిగతం గా మాట్లాడుకుని వెళ్ళడం జరిగిందన్నారు. మిగతా ఇద్దరు విద్యార్థులు కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఇందులో తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ మూడవ దశ రీ సర్వే, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సరిపడా గుర్తించాలని, త్రాగు నీటి ఎద్దడి వచ్చే కరువు మండలాలను గుర్తించి వాటిలో నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలని కోరారు. ఎలాంటి అలసత్వం ఉండరాదని అన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని సూచించారు. రోజువారీ ధాన్యం ధరలు సిఎం యాప్ లో అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ సర్వే ఎంపిడిఓ యంత్రాంగం వాలంటీర్లు రెండు గృహ సందర్శనలు చేసేలా వేగవంతం చేయాలనీ, ఎఎన్ఎం గృహ సందర్శన చేసి టెస్టింగ్ లు షెడ్యూల్ మేరకు జరిపేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డులు శతశాతం పంపిణీ చేసి ఈ-కెవైసి అప్డేట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి కుటుంబం డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకుని అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేయాలని, అన్ని వర్గాల వారు ఇందుకు సహకరించాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడు ముక్కంటి ఆలయ నిత్యోత్సవాల వివరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నుంచి నిత్యోత్సవాల వివరాలను కార్యనిర్వహణాదికారి ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 4.30గంటలకు మంగళ వాయిద్యాలు, 5గంటలకు గోపూజ, సుప్రభాతం, సర్వదర్శనం, 6గంటలకు ప్రథమ కాలాభిషేకం, 7.30గంటలకు ద్వితీయ కాలాభిషేకం, 10గంటలకు చుట్టూ దేవాలయాల నైవేద్యం, నిత్యోత్సవం, 10.30గంటలకు ఉచ్చికాలాభిషేకం, మధ్యాహ్నం 3గంటలకు కన్నప్ప కొండకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు బయలుదేరడం, సాయంత్రం 4గంటలకు భక్తకన్నప్ప ధ్వజారోహణం ప్రారంభం, 6గంటలకు గ్రామోత్సవం, రాత్రి 7గంటలకు స్వామి అమ్మవా ర్లకు ధూప,దీప నైవేద్య సమర్పణ, 8గంటలకు మృత్సం గ్రహణం, అంకురార్పణ, వాస్తు శాంతి, 9.30గంటలకు పల్లియరపూజ, దర్శనం ముగింపు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డిని చూసి ఓటు వేయాలి

– మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : ఏప్రిల్ లో జరగబోవున్న ఎన్నికలలో సూళ్లూరుపేట శాసనసభ్యులుగా వైఎస్ఆర్సిపి పార్టీ తరపున పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. సూళ్లూరుపేటలోని టివిఆర్ఆర్ కళ్యాణమండపం నందు వైయస్సార్సీపి అసమ్మతి వర్గ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజీవయ్య అందర్నీ కలుపుకొని పోవాలని ఒక వర్గానికి మాత్రమే సపోర్ట్ చేయకూడదని ఇరువర్గాల తో సమన్వయంగా ఉండాలని తెలిపారు. అలా ఎమ్మెల్యే సమన్వయం కాకపోతే తమ దృష్టికి తీసుకుని వస్తే అధిష్టానానికి తెలియపరుస్తానని చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని చూసి మనము ఓట్లు వేయాలని రాబోవు ఎన్నికల్లో మరలా మనం జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవ య్య మాట్లాడుతూ తాను తెలిసి ఎవరికి అన్యాయం చేయలేదని అలా ఎవరికైనా తనవల్ల ఇబ్బంది పడి ఉంటే వారిని క్షమాపణ కోరుకుం టున్నానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మనందరం మన పవిత్ర మైన ఓట్లను మన అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డిని మరల మనం సీఎం గా చూడాలని వైయస్సార్సీపీ కార్యకర్తలను కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయ కులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి, కట్టా సుధాకర్ రెడ్డి, కళ్ళ త్తూరు శేఖర్ రెడ్డి, ముచ్చలగుంట రమణారెడ్డి, ఎలసిరిగోపాల్ రెడ్డి, గండవరం సురేష్ రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునస్వామి నాయుడు, వైయస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రధాన అర్చకులకు బంగారు ఆభరణాలు అప్పగింత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి అలంకరించడానికి అవసరమైన బంగారు ఆభరణాలను శనివారం ఆలయ ప్రధాన అర్చకులకు అప్పగించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ బ్యాంకులోని లాకర్లలో ఉంచిన ఆ బంగారు ఆభరణాలను అధికారులు పరిశీలించి ప్రధాన అర్చకులకు అందజేశారు. బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు ఈ ఆభరణాలను స్వామి అమ్మవార్లకు అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్వీ నాగేశ్వరావు, సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్షకులు కళ్యాణి, అకౌంటెంట్ యుగంధర్, అప్రైజర్ రవిచంద్ర, అలంకార గురుకుల్ రాజేష్, సూరి పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్చార్జి టి.రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ ట్రూప్ స్కౌట్స్, గైడ్ విద్యార్థులు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, అసిస్టెంట్ గైడ్ కమిషనర్ చింతపూడి పార్వతి స్కౌట్ మాస్టర్ యోగానంద, ధనుష్. తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు,తమిళం,హిందీ, సంస్కృతం పరీక్షలు జరిగాయి . పరీక్షల చీఫ్, ప్రిన్సిపాల్ జగన్మోహనాచారి, డిపార్ట్మెంట్ అధికారి జాకీర్ హుస్సేన్ పర్యవేక్షణలో ఇంటర్ పరీక్షలు కొనసాగాయి . కాగా 305 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా,295 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్టు అధికారులు పేర్కొన్నారు. మిగిలిన 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాన్ని ఎస్ఐ వీరాంజనేయులు తనిఖీ చేశారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షకేంద్రంపరిధిలో144 సెక్షన్అమలు చేస్తున్నట్లు వివరించారు.

కృష్ణమాచారికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర – రామచంద్రాపురం : మండలంలోని అనుప్పల్లి గ్రామా నికి చెందిన తాండాయం కృష్ణమాచారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరు మల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరీలు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, టిడిపి యువ నాయకుడు బండి విజయ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ రత్నం నాయుడు, రాంపురిఅల్లేయ్య ఎద్దులరాకేష్‌రెడ్డి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపిపిఎస్ ఉర్దూ స్కూల్‌ని తనిఖీ చేసిన ‘ ఏఎంఓ’

విశాలాంధ్ర – సదుం : సదుం మండలంలోని ఎం పి పి ఎస్ ఉర్దూ స్కూలు ని ఎస్ అబ్దుల్ గని స్టేట్ మైనారిటీ వింగ్ ఏ ఎం ఓ వారు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో నమోదు పెంచాలని పాఠశాలని తగిన ప్రణాళికలు ఉన్నాయో లేవో అని అడ్మినిస్ట్రేటివ్ పెంచాలని కోరడమైనది సమగ్ర శిక్ష చిత్తూరు నుండి ఎన్ అజయ్ కుమార్ రెడ్డి, ఏ ఎల్ ఎస్ సి ఓ ప్రభాకర్ వర్మ, అయి కోఆర్డినేటర్ ఎస్ ఎం సి మున్ ఆఫ్, చైర్ పర్సన్ ఆర్ టి డి టీచర్ కమరుద్దీన్, వచ్చి పాఠశాలను పరిశీలించారు జగనన్న విద్యా కానుక ప్రతి ఒక్క విద్యార్థికి అందుతుందా లేదా అని పరిశీలించారు పాఠశాలలో ఉన్న విద్యార్థులను అడిగి వాళ్ళ సంతోషాన్ని చూడడం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని హెచ్ఎం కు తెలపడం జరిగింది.

సముద్రంలో విద్యార్థి గళ్లంతు

విశాలాంధ్ర -సదుం : సదుం మండలానికి చెందిన విద్యార్థి ప్రభు పలమనేరు వెటర్నరీ కళాశాలకు చెందిన విద్యార్థులు తమిళనాడు టూర్ లో సముద్రం లో గళ్ళంతైనరు విద్యార్థులలో సదుం కు చెందిన ప్రభు (17)రెడ్డివారిపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని పెడకంటి వారిపల్లి కి చెందిన పల్లం కృష్ణయ్య, సిద్దమ్మ కుమార్తె శివరాణి కుమారుడు ప్రభు గా గుర్తించిన గ్రామస్థులు. గ్రామస్థుల కథనం మేరకు ప్రభు తండ్రి పులిచెర్ల మండలం లో మరణించడం తో, ప్రభు అమ్మమ్మ, తాత వద్ద వుండి చదువుకొంటున్నట్లు సమాచారం.

సమగ్ర శిక్షా అధికారులు మండల పర్యటన

విశాలాంద్ర-చౌడేపల్లి : సమగ్ర శిక్షా రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి అబ్దుల్ ఘని మరియు చిత్తూరు జిల్లా సమగ్ర శిక్షాఐ.ఐ.ఈ కో ఆర్డినేటర్ ప్రభాకర్ వర్మ సహిత విద్యకు సంబందించి ఇంటివద్దనే విద్యలో భాగంగా పట్టణం లో షారుఖ్ తల్లిదండ్రులను కలవడం జరిగి ంది. ఈ సందర్బముగా ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలియజ ేశారు. తదుపరి మండల విద్యాశాఖ కార్యాలయం ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 1 కేశవరెడ్డి,ఎం.ఈ.ఓ 2 తిరుమలమ్మ ఐ.ఈ రీసోర్స్ పర్సన్స్ గంగాధర్,రామ్మోహన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారుడు, గంగవరం వాస్తవ్యులైన షేక్ రషీద్ గారి కుమార్తె అయిన శ్రీ ఎస్.యాస్మిన్ సూచనల మేరకు జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా... దిగువ తెలిపిన షెడ్యూలు గంగవరం పరిధిలోని స్థిరాస్తికి సంబంధించిన ఒరిజినల్ విక్రయపత్రం నెం. 338/2002, తేది: 25.02.2002 దార పోయినది. సదరు విషయమై పలమనేరు అర్బన్ పోలీస్‌స్టేషన్ సందు ఫిర్యాదు చేయగా తేది: 19.02.2024న "నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్" జారీ చేసియున్నారు. ఎవరికైనను దొరికిన యెడల దిగువ తెలిపిన చిరునామాకు 07 రోజులలోపు చేర్చగలరు.

SCHEDULE: Chittoor District - Palamaner Sub-District - Chitoor Zilla parishath - Gangavaram Mandal and Madala Parishath - Gangavaram Village Accounts - Gangavaram Grama Panchayath - Gangavaram Ward No.6, Sai nagar residential area - Old D.No.6-51, new D.No.6-138 - An extent of Ac.0.21 cents of land in Sy.No.440-2 - bounded on: East : House of Shaik Moula West : 12 fts. wide road, North : Site of K.Gopal Shetty & others South: 12 fts. wide road. In between this site measuring East to West 15 1/2 fts. or 4.72 mts. North to South 30 fts. or 9.144 mts. Admeasuring 465 Sq.fts. or 51.66 Sq.yards of site and in it constructed at an extent of 317.5 Sq.fts. of R.C.C. house together with structures and fixtures. Electricity service connection No. 1085, etc.

M.HARISH, Advocate,
No.100, 1st Floor, prakasam Road,
Tirupati, Cell: 9949995779.

బాల్యాన్ని చిదిమేయొద్దు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బడిలో బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన బాల్యాన్ని బాల్య వివాహాలు చేసి చిదిమే యొద్దని తంగేళ్లపాళెం దళితవాడ అంగన్వాడీ కార్యకర్త పద్మావతి పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెంలో శనివారం తంగేళ్లపాళెం దళితవాడ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గ్రామ మంతటా తిరిగి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. బాల్య విహహాలు చేసినా, ప్రోత్సహించినా ఎదుర్కొనే శిక్షలను గ్రామస్థులకు విశదీకరించి చెప్పారు. ఈ నెల 10వ తేదీన శ్రీకాళహస్తిలో జరిగే ఆదిదంపతుల కల్యాణోత్సవంలో ఎక్కువ శాతం బాల్యవివాహాలు జరిగే అవకాశాలు ఉన్నాయని... ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే వెంటనే అంగన్వాడీ కార్యకర్తలకు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, అంగన్వాడీ ఆయా తేజోవతి పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై రౌడీ షీట్

ఎన్నికలు ఏకపక్షం చేసుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సార్వత్రిక ఎన్నికలు ఏకపక్షం చేసుకోవడానికి అధికార పార్టీ నేతలు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. ప్రజల్లో పలుకుబడి... పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే తెలుగుదేశం పార్టీ నేతలపై రౌడీ షీట్ తెరచి... వారిని బూతుల వద్ద లేకుండా చేయాలని కుట్ర పన్నారు. రౌడీ షీట్ తెరిస్తే ఎన్నికల వేళ ఏజెంటుగా కూర్చోవడానికి వీలు లేదు. ఈ పన్నాగంతోనే వైసీపీ నేతలు ఏం చెబితే పోలీసులు అది చేస్తున్నారు. ముఖ్యంగా ఏర్పేడు పూర్వపు సీఐ శ్రీహరి తీరు విమర్శలకు తావిస్తోంది. ఏర్పేడు మండలంలో కీలకంగా వ్యవహరించే తెలుగుదేశం పార్టీ నేతలపై ఈయన జనవరి 12వ తేదీన రౌడీ షీట్ తెరవడమే ఇందుకు నిదర్శనం. ఎలాంటి నేర చరిత్ర లేని ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామానికి చెందిన పేరం నాగరాజు (50), ఏర్పేడు మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పేరం ధనుంజయులనాయుడు (62), పెనుమల్లం పంచాయతీ ఎంఎంకండ్రిగకు చెందిన మాజీ సర్పంచ్ బి.బాబునాయుడు (నిరంజన్ బాబు), వికృతమాలకు చెందిన మాజీ సర్పంచ్ హేమాక్షి(40), మడిబాకకు చెందిన మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆర్.మల్లిఖార్జుననాయుడు (64), గోవిందవరం మాజీ సర్పంచ్ పేరం చిరంజీవులు నాయుడు (68), అంజిమేడుకు చెందిన ఏపీసీడ్స్ మాజీ డైరెక్టరు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కందాటి శివశంకరరెడ్డి (67)పై రౌడీ షీట్ తెరిచారు. వీరంతా మాజీ ప్రజాప్రతినిధులే. ఏర్పేడు మండలంపై పూర్తి పట్టు ఉన్న నేతలు. వీరితో పాటు మరికొంతమందిపై మొత్తం 22మందిపై రౌడీ షీట్ తెరచినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇక శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట మండలాల్లో కూడా తెలుగుదేశం పార్టీలో కీలకంగా ఉండే నేతలపై రౌడీ షీట్ తెరవనున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేసిన తెలుగుదేశం పార్టీ నేతలపై అధికార పార్టీ నేతలు చెప్పినట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా పలువురి నేతలపై ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నారు. ఈ కేసులను సాకుగా చూపుతూ వీరందరిపై రౌడీ షీట్ తెరవనున్నట్లు సమాచారం. ఈ విషయమై తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ఎస్పీ మలిక గర్గ్ ను కలసి వినతిపత్రం కూడా అందచేసిన విషమం పాఠకులకు తెలిసిందే. రాజకీయ ఒత్తిళ్లతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న పోలీసు అధికారులపై ఉన్నతాధికారులు, ఎన్నికల కమిషను ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

నేడు పల్స్ పోలియో కార్యక్రమం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

విశాలాంధ్ర -చిత్తూరు: పోలియోను శాశ్వతంగా నివారించాలన్న సంకల్పంతో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా2,09,971 మంది ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందుకోసం1,415 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న 69 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లలో కూడా పోలియో చుక్కలను వేయనున్నారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ లో కూడా ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేపట్టారు. 149 హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించి అక్కడ ఉన్న చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

పల్స్ పోలియో పై ర్యాలీ అవగాహన

విశాలాంధ్ర - కార్వేటినగరం : మార్చి మూడవ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో చుక్కలను విజయవంతం చేయాలంటూ కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి శనివారం ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ భువనేశ్వరి హేమశ్రీలు మాట్లాడుతూ సున్న నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులంతా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 35 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6 నుండి సాయంత్రం వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది త్యాగు అంబరీష్ రాజు ఈ దయ్ తుల్లా, భాగ్యం, అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపుకు యువత పాత్ర కీలకం

- వైయస్ఆర్ యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో విజయానంద రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు : ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన సీఎం జగన్మోహన్ రెడ్డి వైపే రాష్ట్ర ప్రజానీకం ఉన్నారని చిత్తూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయనందరెడ్డి అన్నారు. శనివారం మురకంబట్టులోని ఓ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్ యువజన విభాగం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యువకుల నుండి అపూర్వ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ పార్టీలో యువత పాత్ర చాలా కీలకం అని యువతకు,కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని పార్టీ కోసం కష్టపడిన వారిని ప్రాణాలైనా అడ్డుపెట్టి కాపాడుకుంటానని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.2.55 లక్షల కోట్ల నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాలకు నేరుగా అందడం ఒక చరిత్ర అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. ప్రజల చెంతకే పాలనను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. 2వేలు జనాభా దాటిన ప్రతి గ్రామానికి సచివాలయాన్ని తీసుకొచ్చి పరిపాలనను సరలీకరించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నూతన భవనాలు, నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి పనుల కళ్ళకు కట్టినట్లుగా కనపడుతున్నాయన్నారు.జగన్ తన పాలనలో ఏడాదికి పెన్షన్లకు రూ 24 వేల కోట్లు,ఉచిత విద్యుత్ రూ 11 వేల కోట్లు,ఆరోగ్యశ్రీ, 108,104 పథకాల నిర్వహణకు రూ 4400 కోట్లు, సబ్సిడీరేషన్ బియ్యం నకు రూ 4600 కోట్లు ,ఫీజు రీయంబర్స్ మెంట్ కు రూ 2800 కోట్లు,సంపూర్ణ పోషణ, గోరుముద్ద లాంటి 8 పథకాలుకు ఏటా రూ 53 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు.ఈ పథకాలను ఎవరు అధికారంలోకి వచ్చినా అమలు చేయాల్సిందేన న్నారు.2014లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు భవిష్యత్ కు గ్యారంటీ అంటూ ఆరు గ్యారంటీ పథకాలు తెస్తామని మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టు చున్నారన్నారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మురళీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రి, కార్యదర్శులు రూపేష్ రెడ్డి, మురళీ నాయకర్,జయచంద్ర, నియోజకవర్గ అధ్యక్షుడు శశిదీప్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు డి.సి.మనోజ్ రెడ్డి, రూరల్, గుడిపాల మండల అధ్యక్షులు స్టాండ్లి,సీలంబర్, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- చిత్తూరు డిఎస్పి

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ 30 యాక్టును అమలు చేసినట్లు చిత్తూర్ డిఎస్పి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంలో, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో పూర్తిచేయుటకు చిత్తూరు జిల్లా ఎస్.పి జాషువా అదేశాలు మేరకు చిత్తూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మార్చి 01 వ తేది నుండి సార్వత్రిక ఎన్నికలు పూర్తి అయ్యేవరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కు సంబందపడిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, నిర్వహించకూడదన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న చిత్తూరు 1 వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు 2 వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు తాలుకా, జి.డి. నెల్లూరు, ఎన్.ఆర్ పేట, పెనుమూరు, యాదమరి, గుడిపాల, తవణంపల్లి, కాణిపాకం, పూతలపట్టు, ఐరాలా, కల్లూరు రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు జరపకూడదన్నారు, అలా జరపాలనుకున్న నేపథ్యంలో ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజల యొక్క శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అందరూ సహకరించాలని డీఎస్పీ రాజ గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

విశాలాంధ్ర -చిత్తూరు : ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ లో వివిధ పోస్టులకు నియమకాలకు నూతనంగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి విజయ శంకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈపోస్టులకు ఎనిమిదో తరగతి ,ఐటిఐ ,10 ం 2, ఇంటర్మీడియట్ విద్యార్హతతో 17 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాలు వయసు గలిగిన అభ్యర్థుల నుండి అగ్ని వీర్ టెక్నికల్ , జనరల్ డ్యూటీ, నాన్ టెక్నికల్ , స్టోర్ కీపర్ , ట్రేడ్స్ మాన్ పోస్టుల నియమకానికి మార్చి 22, 2024 వరకు అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ రిక్రూట్మెంట్ కి సంబంధించి సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ డస్ట్ నెంబర్ 0863 -2230008 సంప్రదించాలని ఆయన తెలియజేశారు.దళారుల వలలో పడద్దని ఇండియన్ ఆర్మీ నియామకాలు పూర్తిగా ప్రతిభ ఆధారంగా నిష్పక్షపాతంగా జరుగు తాయని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

ఉపాధి సోషల్ ఆడిట్ సర్వం మోసం గురూ...

- కోట్లాది రూపాయల పనులు
- ఎనిమిది వేల రూపాయల అవినీతిగా ప్రకటన టాప్
- ఆడిట్ నిర్వహణ కోసం జాబ్ కార్డు ?200 వసూలు
- కేవలం గంటలోనే మండల బహిరంగ సభ పూర్తి

విశాలాంధ్ర - రామచంద్రపురం : మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంకు శ్రీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పైన గత వారం రోజులుగా జరిగిన సామాజిక తనిఖీ అంతా మోసం గురూ... అంటూ మండల ప్రజలు విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను అమలు చేస్తూ ఉంది. ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా నియంత్రించడానికి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ తో గ్రామాలలో మస్టర్లను చేత పట్టుకొని ప్రతి కూలి ఇంటికి వెళ్లి పరిశీలిస్తారు. వారు గడిచిన సంవత్సరంలో ఎన్ని రోజులు ,ఎక్కడెక్కడ పనులు చేశారనే వివరాలు వారికి తెలిపి ,వారిని తీసుకుని వెళ్లి పనులలో రికార్డు ప్రకారం కొలతలను సేకరిస్తారు. సామాజిక తనిఖీ సందర్భంలో రికార్డులను అనుసరించి కూలీలు తెలిపిన వివరాలు సక్రమంగా లేకపోతే వాటిని తనిఖీ బృందం నమోదు చేసుకుని సదరు కూలీ నుంచి సంతకం తీసుకుంటారు. గ్రామమంతా నిర్ణయించిన రోజులో తనిఖీ చేపట్టిన అనంతరం ఒకరోజు గ్రామస్థాయిలో బహిరంగ సభ నిర్వహించి జరిగిన పనులు, చోటు చేసుకున్న అవకవకలను వివరిస్తారు. అదేవిధంగా మండల స్థాయిలో అన్ని పంచాయతీల నుంచి సేకరించిన వివరాలను లోటుపాట్లను బహిర్గతం చేయటానికి బహిరంగ సభ ఏర్పాటు చేస్తారు. సామాజిక తనిఖీ పైన ఒకప్పుడు ప్రజలలో ఎంతో విశ్వాసం ఉండేది ఉపాధి సిబ్బంది పాల్పడిన అవినీతి లక్షలలో బయటపడేది. అవినీతి రహితంగా పనులు జరగటానికి సామాజిక తనిఖీ ఒక ఆయుధంగా పనిచేస్తూ ఉండేది. అలాంటిది ప్రస్తుతం పూర్తిగా లంచాలతో పక్క దారిన పడుతూ ఉండటం సర్వత్ర విమర్శలకు దారితీస్తూ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకా లను పక్కదారి పట్టిస్తూ సామాజిక తనిఖీకి వచ్చే బృందానికి వారి స్థాయిని బట్టి పెద్ద మొత్తాలను అప్పజెపుతూ, కట్టే కొట్టే తెచ్చే అన్న రీతిలో ఉపాధి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆడిట్ ను పూర్తిచేసిన వైనం మండల ప్రజలలో పలు అనుమానాలకు తావిస్తూ ఉంది. రామచంద్రాపురం మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కోట్లాది రూపాయలతో చేపట్టబడ్డాయి. గంపగుత్తగా ఈ పనులలో ఉపాధి సిబ్బంది ఏపీవో సహాయ సహకారాలతో తమ చేతివాటం చూపారని కూలీలు వాపోతున్నారు. ఈ మోసాలను సోషల్ ఆడిట్లో బయటపడకుండా ఉండటానికి ఉపాధి సిబ్బంది తమ పరిధిలోని ప్రతి జాబ్ కార్డు హెూల్డర్ దగ్గర 100 నుంచి 200 రూపాయలు వరకు వసూలు చేసి తనిఖీ బృందానికి మామూళ్ళగా ఇచ్చారని మండలమంతా వినిపిస్తున్నాయి. తనిఖీ బృందం మామూలు పుచ్చుకొని గ్రామాలలో తూతూ మంత్రంగా తనిఖీ చేశారని కూలీల వద్ద తెల్ల పేపర్లలో సంతకాలు పెట్టుకుని తరువాత తమకు నచ్చిన విధంగా రాసుకున్న ట్టు సమాచారం.కష్టం ఒకరిది ఫలితం ఒకరిది: ఎండలలో కష్టించి ఉపాధి పనులు చేపట్టే కూలీలకు అరాకొరవ మొత్తాలు అందుతు న్నాయి. పనులు నిర్వహించే ఉపాధి సిబ్బందికి లక్షలాది రూపాయ లు చేరుతున్నాయి. పనులకు వెళ్ళని వారి పేర్లు మస్టర్లలో నమోదు చేసి సిబ్బంది ఆ మొత్తాలను నొక్కేస్తున్నారు. బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా కూలీల వేలిముద్రలు సేకరించి గుట్టు చప్పుడు కాకుండా పెద్ద మొత్తంలో సిబ్బంది ఉపాధి డబ్బులను కాజేస్తున్నారు. కష్టపడి పని చేసే కూలీలకు వందల రూపాయలు వస్తుంటే బోగస్ పేర్లను నమోదు చేసుకునే ఉపాధి సిబ్బందికి లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నట్లు తెలుస్తూ ఉంది. గత 15 సంవత్సరాలుగా ఉపాధి పనులు చేస్తున్న కూలీలు కూలీలు గానే ఉండటం, పనులు చేయిస్తున్న ఉపాధి సిబ్బంది కోట్లాది రూపాయలకు పడగలెత్తడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చని మండల ప్రజలు అంటున్నారు. ఈ ఆరోపణలకు వూతమిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభను తూతూ మంత్రంగా నిర్వహించటం మండల ప్రజలను మరింత ఆశ్చర్యానికి గురి చేస్తూ ఉంది. సంవత్సరం జరిగిన పనులను కేవలం ఒక గంట సమయం కూడా కాకముందే బహిరంగ సభలో వివరించటం కోట్లాది రూపాయల పనులలో కేవలం ఎనిమిది వేల రూపాయలు మాత్రమే అవినీతి చోటు చేసుకున్నట్లు బహిరంగపరచటం ఎంతో శోచనీయమంటు న్నారు. మండల ప్రజలు. సోషల్ ఆడిట్ కి లక్షలాది రూపాయలను ఖర్చుచేసి కేవలం ఎనిమిది వేల రూపాయ లను అవినీతిగా చూపటం కొండను తవ్వి ఎలుకను పట్టటం అన టంలో ఎలాంటి అతిశయోక్తి లేదంటున్నారు విశ్లేషకులు. మండల ంలో సోషల్ ఆడిట్ సందర్భంగా చోటు చేసుకున్న కార్యచరణపై ఉన్నత స్థాయి అధికారులతో తిరిగి తనిఖీ చేయించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

యువత లక్ష్యాన్ని ఛేదించాలి

సానుకూల దృక్పథంతో విజయాలు సాధించాలి

నా తండ్రి పులివర్తి నాని ప్రజలకు అండగా ఉంటారు టిడిపి యువనేత పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: చదువుతున్న చదువుకొన్న యువత చేతిలోనే దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మితమవుతుందని నమ్మే వ్యక్తి నా తండ్రి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" అని ఆయన తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రగిరి మండలం, కొటాల పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. యువత లో నిరంతరం అధ్యయన సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి, సానుకూల దృక్పథంతో లక్ష్యాన్ని సమర్థంగా అధిగమించడానికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించి, చేయూత నిచ్చేది పులివర్తి నాని అని వినీల్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, మెగ డిఎస్సీల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు సమర్థ వంతంగా అమలు చేయడమే కాకుండా సంపద సృష్టించగల నారా చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని కోరారు. అలాగే పులివర్తి నాని ఇప్పటి నుంచే పరిశ్రమల ఏర్పాటు, మౌళిక వసతుల కల్పన, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని అన్నారు. యువత, నిరుద్యోగులు, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదవండి - కష్టపడి రాయండి

- పది విద్యార్థులకు సరస్వతీ పూజ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పదో తరగతి పరీక్షల సాధనతో ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు విద్యార్థులు ఎక్కువ మార్కులు రావాలన్న మొదటి స్థానంలో నిలవాలని ఉద్దేశంతో విద్యార్థులు విరామం లేకుండా పోటీతత్వంతో ఇష్టంతో చదివి కష్టంతో పరీక్ష రాసేవారికి చదువుతో పాటు భగవంతుని అనుగ్రహం కూడా చాలా అవసరమని ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ నిర్వహించారు, 9వ తరగతి విద్యార్థులు వారికి వీడ్కోలు పలికారు, పూజా కార్యక్రమం సందర్భంగా బాలికలు పట్టు వస్త్రాలు , బాలురు కొత్త బట్టలతో పాఠశాల ప్రాంగణంలో కళకళలాడింది,ఉప్పుతో ఓం ఆకారం పలువురిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు హిత బోధ చేశారు,భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే పదవ తరగతి పాఠశాల దశ కీలకమైనదని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని అన్నారు. విద్యార్థుల పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు, పాఠశాలకు ప్రతిష్టత తీసుకురావాలన్నారు,పదవ తరగతి తర్వాత ఏ కోర్సులో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందో ఆ కోర్సును మీకు ఇష్టమైన రంగంలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బు ప్రసాద్, వేణుగోపాల్, దేవేంద్ర,దాసు, లక్ష్మయ్య, జగన్నాధం, మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో మందుబాబుల ఆగడాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : విద్యార్థుల గ్రామీణ ఆటలు క్రీడలలో ప్రతిభ కనపరచడం కోసం ఉన్న క్రీడా మైదానంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకి శృతిమించుతున్నాయి, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం సుమారు 10 ఎకరాల వరకు విద్యార్థుల ప్రతిభ కోసం ఏర్పాటుచేసిన మైదానంలో శనివారం మద్యం బాబులకు అడ్డగా నిలుస్తూ ఆగడాలు పెరిగిపోతున్నది. మందుబాబులు రాత్రిపూట మద్యం తాగుతూ సీసాలను పడవేయడమే కాక పగలగొడుతున్నారు, మందు సేవించే వారు విద్యావంతులు ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్న యువకులు, పోకిరి వ్యక్తులు, విచ్చలవిడిగా మద్యం సేవించడానికి కేంద్రం గా మారిపోతున్నది. తాగిన సీసా బాటిళ్ళ పగలగొట్టి మైదానంలో పడవేస్తున్నారు, దీంతో ఆరోగ్యం కోసం నడక సాగిస్తున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు, వివిధ రకాలైన శిక్షణ పొందుతున్న యువకులు, మైదానంలో వ్యాయామం చేస్తుంటారు, వీరు తీవ్ర ఆందోళన పడుతున్నారు, కొంతమందికి పాదాలకు గాజు సీసా పలుకులు గుచ్చుకోవడంతో ఆసుపత్రి పాలయ్యారు, రాత్రి సమయాల్లో విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ మందుబాబులు రాత్రిపూట తమ అడ్డాలుగా మార్చుకుంటున్నారు, ఈ మైదానం చుట్టూ సంక్షేమ వసతి గృహాలు, ముందు భాగం రెవెన్యూ కార్యాలయం, ఉత్తరభాగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆవాసాలు ఉన్నాయి, రాత్రిపూట మద్యం సేవించే వ్యక్తులు కేకలు తో అల్లరి చేయడం ఇబ్బందికరమైన స్థితి నెలకొన్నది, పగటిపూటగా ఇటుక వచ్చే ప్రజలకు అసౌకర్యంగా ఉన్నది. పట్టించుకోవలసిన పోలీసులు చోద్యం చూడడంతో మద్యం బాబుల ఆగడాలు పెరిగిపోతున్నాయి, సంబంధిత అధికారులు చొరవ చూపు మైదానంలో భద్రత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం

మొదటి ఓటు టిడిపికే వేయాలి

నూతన ఓటర్ల సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ హెలెన్

విశాలాంధ్ర- సత్యవేడు:రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మొదటి ఓటు సిబిఎన్కే వేయాలని సత్యవేడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ కోరారు .శని వారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే హేమలత అధ్యక్షతన ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంపై నూతనంగా ఓటు నమోదు చేయించుకున్న యువతీ యువకులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క చంద్ర బాబు నాయుడు కే ఉంటుందన్నారు.ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సందర్భంలోనూ అధికారం చేపట్టిన చంద్రబాబు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశారన్నది అందరికీ తెలిసిందే అన్నారు. అయితే గడచిన నాలుగున్నర ఏండ్లుగా రాష్ట్రం అన్ని రంగా ల్లోనూ పాతాళానికి తొక్కబడిందన్నారు.అభివృద్ధికి నోచుకోక పోగా అంబేద్కర్ రాజ్యాంగం సైతం సక్రమంగా అమలు కాని పరిస్థితి ఏర్పడిందన్నారు .ప్రస్తుతం రాష్ట్రంలో ఇసుక,సహజవనరులు విచ్చలవిడిగా దోపిడీ జరుగుతున్నట్టు ఆమె ఆరోపించారు.జరగనున్న సార్వత్రిక ఎన్నికలు కీలకమన్నారు.మద్యం డబ్బుకు ప్రలోభపడి అమూల్యమైన ఓటును అమ్ముకుంటే రాష్ట్రం అన్ని విధాల నష్టపోతుందన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవంతో గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబు నాయుడుకు ఓటు వేసి విధ్వంసకర శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతీ యువకులపై ఉందన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపట్టగానే 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.దీంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తరించడం జరుగుతుందన్నారు.ఈ లోపు చదువుకున్న నిరుద్యోగ యువకులకు నెలకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు చెల్లిస్తామన్నారు.తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులు రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. అయితే ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ ప్రజలు ఓటు వేసిన పాపానికి ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధిలో 25 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళింది అన్నారు.మరోసారి ఛాన్స్ ఇస్తే శ్రీలంక అవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాల న్నారు.దీనిపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.తదనంతరం ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం సంబంధించిన గోడపత్రికలను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ టిడిపి నేతలు కలిసి ఆవిష్క రించారు.ఈ కార్యక్రమానికి తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కృష్ణ యాదవ్,స్పోక్ పర్సన్ తులసి,టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్,టిడిపి నాయకులు శివకుమార్ నాయుడు, గోవిందచౌదరి,సంతోష్‌కుమార్,సాదు,హరినాయుడు,లీలాకుమార్,మ ల్లికార్జున్నాయుడు,మహిళా అధ్యక్షులు లత, మంజుల పాల్గొన్నారు.

పల్స్‌పోలియో చుక్కలపై పల్లెల్లో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై పల్లెల్లో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి దాసు కుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ ప్రచార వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు.దాసుకుప్పం పిహెచ్సి పరిధిలో 4079 మంది పిల్లలకు సంబంధిత ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారన్నారు.దీనికిగాను 23 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మూడు రూట్లలో 92 మంది సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. జీరో నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయడానికి వారి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.మార్చి 4వ తేదీన పోలియో చుక్కలు వేసుకొని పిల్లలను గుర్తించి ఇండ్ల వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,ఫార్మసిస్ట్ భార్గవి హెడ్ నర్స్ పార్వతి,హెల్త్ సూపర్వైజర్ షణ్ముఖం,పలువురు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివాకర్ శనివారం తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మైక్ ద్వారా ప్రచారం కార్యక్రమం చేపట్టారు,అప్పుడే పుట్టిన బిడ్డల నుండి ఐదు సంవత్సరాలకలిగిన చిన్నారులు కు ఆదివారం జరిగే పల్స్ పోలియో ఉపయోగించుకోవాలన్నారు. మండలంలో 28 పంచాయతీలలో, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా నేటి నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మొదలుకొని ఐదేండ్లలోపు చిన్నారులకు చుక్కల మందు వేయనున్నారు. ప్రయాణ బస్టాండ్ ప్రాంగణాలు, తాత్కాలిక వలస కార్మికుల నివాస ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలు, వివిధ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. నిర్మాణ పనుల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది బృందాలుగా ఏర్పడి విజయవంతం చేయుటకు సర్వసిద్ధంగా ఉన్నామన్నారు.

బాబు ముఖ్యమంత్రి అయ్యేవరకు

అవిటితనాన్ని లెక్క చేయను

ప్రతి శనివారం శ్రీవారికి మొక్కులు చెల్లిస్తూనే ఉంటా

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర యువత భవితకు భరోసా కల్పించటమే కాకుండా ప్రత్యేక ప్రతిభా వంతులకు సమర్థ వంతంగా సంక్షేమ పథకా లు అందించే నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయ్యేం తవరకు నా అవిటి తనాన్ని కూడా లెక్కచేయ కుండా ప్రతి శనివారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీవారి మెట్టు మార్గం ద్వారా వెళ్లి మొక్కులు చెల్లించుకుం టున్నానని తెలుగుదేశం పార్టీ అభిమాని పెరుమాళ్ళ పల్లికి చెందిన ప్రత్యేక ప్రతిభవంతుడు జీవన్ కుమార్ తెలిపారు. శనివారం అయిన శ్రీవారి మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరుకుని తన ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకొన్నట్లు తెలి పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పెట్టింది తెలియజేశారు. ప్రత్యేక ప్రతిభావంతులకు నారా చంద్ర బాబు నాయుడు అందించిన చేయూతను వివరించారు. అధికారం లోకి రాగానే నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రతిభావం తుల కు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించి ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంఖా మోగించి నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని, అలాగే చంద్రగిరి నియోజకవర్గాన్ని అవినీతి లేని నియో జకవర్గంగా మార్చటానికి కంకణం కట్టుకున్న పులివర్తి నాని ఎమ్మె ల్యేగా గెలుపొందడం తథ్యమని జీవన్ కుమార్ జోష్యం చెప్పారు.

ఈ పంట నమోదు చేసుకోండి

రుణ సహాయం పొందండి : ఏవో భారతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వ్యవసాయం లో ప్రభు త్వం తీసుకొస్తున్న సంస్కరణలను ప్రకారం రైతులకు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి శనివారం రైతులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ నుంచి ఈ - పంట నమోదులో మరిన్ని సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ సీజన్లో మండలంలో ఉన్న భూమి సాగు లక్ష్యం కాగా.. తొలకరి వర్షాలు సమీపిస్తుండగా ప్రస్తుత సీజన్కు సిద్ధపడుతున్న రైతులకు చేసిన కసుగుణంగా వ్యవసాయం చేయాలనే రైతులు అవగాహన కల్పిస్తున్నారు ఎక్కడ సాంకేతిక సమస్యలకు తావులేకుండా పకడ్బ ందీగా ఈ - పంట నమోదుకు శ్రీకారం చుట్టారు.దీంతో సున్నా వడ్డీ,పంట రుణాలతో పాటు పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలుకు ఈ - పంట నమోదే ప్రామాణికం కావడంతో చిన్నపాటి లోపాలకూ ఆస్కారంలేని రీతిలో ఈ - పంట నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు ప్రతి రైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు.

ఏపీలో బీజేపీ అధికారంలోకి రావాలి

- తిరుపతి నేతలకు కేంద్రమంత్రి సూచన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: యావత్తు దేశంలోనూ, ఏపీలోనూ రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయదుందుభి మోగించి అధికారంలోకి వచ్చేలా అందరూ కలసి పనిచేయాలని కేంద్ర మంత్రి మురుగన్ తిరుపతి బీజేపీ నేతలకు సూచించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం శనివారం తిరుపతికి విచ్చేసిన కేంద్ర మంత్రి మురుగన్ కు స్థానిక గరుడ సర్కిల్ వద్ద బీజేపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి, పలువురు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనల మేరకు చేపట్టిన ప్రజా పోరు యాత్ర వివరాలను గుండాల గోపీనాథ్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. రాజ్యసభకు రెండోసారి ఎన్నికైన కేంద్రమంత్రి మురుగన్ తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చారు. మరోసారి రాజ్యసభకు ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదని మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి, ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి అధికారం చేపట్టడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ రాజేంద్రన్, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, బీజేపీ అలిపిరి మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు రాజా, దొరై, శ్రీనివాసులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

తాయిలాలే చెవిరెడ్డి పెట్టుబడి

ఇంకెంత కాలం అక్రమాల రాబడి : పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వ్యాపారమే రాజకీయంగా.. తాయిలాలే పెట్టుబడిగా పెట్టి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిని విస్మరించారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శలు గుప్పించారు.శనివారం “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని”" బాబూ ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగం గా తిరుచానూరు పంచా యితీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్య లను అడిగి తెలుసుకు న్నారు.రెండు సార్లు నమ్మకంతో ఓట్లు వేసిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసింది ఏమి లేదని ఆరోపించారు. నాలుగు పదవులు అలంకరించి తన ఖజానా నింపుకోవటంతోనే ఆయన సమయం సరిపోతుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు విస్మరించారని అన్నారు. రోడ్లు వేయడం, బ్రిడ్జిలు, కల్వర్టు లు, వంతెనలు నిర్మించడం పరిశ్రమలు తీసుకురావటం వంటి అంశాలను పూర్తిగా విస్మరి ంచారని ఆవేదన వ్యక్తం చేశారు. వద్దన్నా గంజాయి మాత్రం పల్లెలో కూడా విచ్చలవిడిగా విక్రయాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లు నమోదుతో చంద్రగిరి పేరుప్రతిష్టలను దేశ వ్యాప్తంగా దిగజార్చేశారనిఆగ్రహించారు.ఇదేనాఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలనా విధానమని ప్రశ్నించారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కలుపై అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పోలియో మహమ్మారిని శాశ్వతంగా తరిమివేసేందుకు ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో డ్రాప్స్ అవసరమని,ప్రతి ఒక్కరూ 5.సంవత్సరం లోపు చిన్నారులకు పోలియో చుక్కలు ఇప్పించండి అంటూ అవిలాల గ్రామ సర్పంచ్ చెందెలి వెంకట రమణ పిలుపునిచ్చారు.ఆదివారం అవిలాల గ్రామ సచివాలయం నందు పోలియో డ్రాప్స్ వేస్తారని పంచాయితీ పరిధిలోని ప్రతి చిన్నారికి పోలియో డ్రాప్స్ ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమములో అవిలాల ప్రధాన ఉపాధ్యాయుడి సహకారంతో విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రేణుకా పరమేశ్వరి వార్షిక మహోత్సవాలు ప్రారంభం

- అమ్మవారి సేవలో నవీన్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక పట్నూలు వీధిలో కొలువైన శ్రీ రేణుకా పరమేశ్వరి ఆలయ వార్షిక మహోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజలు, అర్చనల్లో రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ అండ్ స్థానికుల హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు అయిన పి.నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అమ్మవారి దివ్య మంగళ రూప దర్శన భాగ్యం జన్మ జన్మల పుణ్యఫలం అని నవీన్ అన్నారు. ఆలయ ప్రముఖులు అందజేసిన అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తిరుపతి నడిబొడ్డున వెలసి నిత్యం వివిధ అలంకారాలతో సంతాన, సౌభాగ్య, అష్ట ఐశ్వర్యాల మహాలక్ష్మి గా స్థానిక భక్తుల కొంగుబంగారంగా పిలిస్తే పలికే అమ్మవారు శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆలయ కమిటీ స్థానిక ప్రముఖులచే జరగడం శుభ పరిణామం అన్నారు. ఇందులో భాగంగా గురువారం నుంచి సోమవారం వరకు ప్రతినిత్యం ఊరేగింపు, అన్న దాన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నగరంలో పండుగ వాతావరణంతో పరవ శింప చేస్తున్న పట్నూల్ వీధి పుర ప్రముఖులకు,ఆత్మీయ సోదరులకు దేవాలయ అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనములు తెలిపారు. తిరుపతి నగర ప్రజలందరూ అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని దర్శించి ఆశీస్సులు పొంది ఉత్సవాలలో భాగస్వాములై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించండి

-కమిషనరు రమేష్ బాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతానికి సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు సహకరించాలని పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు కోరారు. పురపాలక సంఘం సమావేశపు మందిరంలో శనివారం ఆయనఅంతర్గత, బహిర్గత, సచివాలయ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... ముక్కంటి క్షేత్రంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పురపాలక సిబ్బందిపై ఉందన్నారు. ఉత్సవాల సమయంలో పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఎక్కడా అపరిశుభ్రంగా ఉండరాదన్నారు. ఎప్పటికపుడు పారిశుధ్య కార్మి కులతో శుభ్రం చేయిస్తూ ఉండాలన్నారు. బ్లీచింగ్ చల్లి శుభ్రంగా ఉంచుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్, వారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రద్దీ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా తాగునీటి వసతి కల్పించాలన్నారు. వాటర్ క్లోరినేషన్ చేయాలన్నారు. ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారును ఆదేశించారు. చతుర్మాడ వీధుల్లో ప్రతి రోజు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ఊరేగింపు జరుగుతుందని... ఎక్కడా ఎటువంటి ఫ్లెక్సీలు ఉండరాదన్నారు. ఒకవేళ ఉంటే వాటిని వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఇక పట్టణంలో ఎక్కడా ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదన్నారు. తోపుడు బండ్లు, వీధి వ్యాపారులకు, దుకాణ యజమానులకు తెలియజేశారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే చట్టపరమైన చర్యలుతీసు కుంటామన్నారు. సిబ్బంది అందరూ సహకరించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు.

పెళ్లి కానుక పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ,డాక్టర్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మన నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగంగా చంద్రగిరి మండలం, చంద్రగిరి పంచాయతీ పాత పేట దిగువ వీధికి చెందిన యు.జాహ్నవి, ఎ.ఉదయ్ తేజ అనే వధూవరులకి శనివారం పెళ్లి సందర్భంగా బంగారు తాళి బొట్టు, వెండి మెట్టెలు, వదూ వరులకు బట్టలు, స్వీట్స్ మరియు గ్రీటింగ్ కార్డ్ ఎమ్మెల్యే పంపించడం జరిగింది. ఈ పెళ్లి కానుకను డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రూపా రామూర్తి, ఎంపీటీసీ సుజాత, సచివాలయం కన్వీనర్ ఒంటి. బలరాం రెడ్డి, కె.బాలాజీవైఎస్ఆర్సిపి నాయకుల చేతుల మీదుగా అందజేసారు.

చంద్రగిరి ఆర్ఎఫ్‌రోడ్‌లో రెచ్చిపోయిన సైకో

ప్రేమించలేదని కారణంతో

యువతిపై కత్తితో దాడి చేసిన మహేష్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్ లో ఓ సైకో శుక్రవారం రెచ్చిపోయాడు. ప్రేమించలేదనే కారణంతో స్రవంతి అనే యువతపై విచక్షణా రహితంగా మహేష్ అనే యువకుడు దాడి చేసాడు.స్రవంతి చెన్నైలోని ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్నట్టు సమాచారం. తల్లిదండ్రులును కోల్పోయి, అమ్మమ్మ సంరక్షణలో ఉంటున్న స్రవంతి పై మహేష్ కన్నేసిన ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు.నిద్రిస్తున్న స్రవంతిపై కత్తితో దాడి చేయటంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో స్రవంతిని రుయా ఆస్పత్రికు తరలించారు. మహేష్ ను పోలీసులు అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

అధికారులకు సహకరించండి ...మీకు న్యాయం చేస్తాం

-నగరి ఆర్డీవో వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ అధికారులకు సహకరిస్తే మీకు న్యాయం చేస్తామని నగరి ఆర్డీవో వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డిగ్రీ కళాశాల ఆవరణంలో నివాసాలు ఉంటున్న వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవొ మాట్లాడుతూ కళాశాల నిర్మాణం కోసం సుమారు గత 20 ఏళ్ల క్రితం ఆ స్థలాన్ని ప్రభుత్వం విద్యాశాఖకు అప్పగించిందని, అందులో కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగిందన్నారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ప్రహరీనిర్మాణానికి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కళాశాలకు కేటాయించి స్థలంలో మీరు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రహరీనిర్మాణానికి ఆరంకం కలుగుతుందని మీరు ప్రభుత్వ అధికారులకు సహకరించి వెంటనే గుడికెలను తొలగించాలని సూచించారు. అధికారులకు సహకరించిన వారికి వెంటనే కళాశాల సమీపంలో ఉన్న స్థలాన్ని చదును చేసి పట్టాలు మంజూరు చేస్తామని. ఆ స్థలం వద్దనుకున్నా పచ్చికా పల్లం రోడ్డులో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇళ్లు కోల్పొతున్న వారికి ప్రత్యామ్నయంగా ఇంటి పట్టాలు అందించి పక్కాగృహాలు మంజూరు చేస్తామని సూచించారు. ప్రభుత్వ అధికారుల మాటలను పెడచెవిన పెట్టి కాళీ చేయయని వారిపై కేసున మోదు చేసి, బలవంతంగా తొలగిస్తామని హెచ్చరించారు. అధికారులు ఇచ్చిన గడువులోపు స్థలాన్ని కాళీ చేయాలని కోట దళితవాడకు గ్రామస్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దనంజయవర్మ ఉప సర్పంచ్ శేషాద్రి, తహసీల్దార్ పుష్పకుమారి, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి ఆధ్యాపకులు కోటదళివాడ గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

విశ్వం పాలిటెక్నిక్,ఏ.పీ.ఆర్.జే.సి, సైనిక్ పోటీ పరీక్షల సమాచార పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు విశ్వం పాలిటెక్నిక్, ఏ.పీ.ఆర్.జే.సి, సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షల సమాచార పత్రికను ఎంఎల్సి, అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ.రామచంద్ర రెడ్డి,విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాధ రెడ్డి అభినందించారు. విశ్వం విద్యాసంస్థల్లో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలైన సైనిక్,మిలిటరీ స్కూల్, నవోదయ,పాలిటెక్నిక్ మరియు ఏ.పీ.ఆర్.జే.సి. పోటీ పరీక్షలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తూ నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ ఎందరో విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మన్ననలు పొందుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ 2023 పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో 119/120 మార్కులతో తమ విద్యార్థిని ఏ.చరిత శ్రీ ప్రథమ ర్యాంకు సాధించింది అని,ఏ.పీ.ఆర్.జే.సి ఫలితాల్లో తనూజ మరియు భువనేశ్వర్ రెడ్డి లు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు, సైనిక్ ఫలితాల్లో వివిధ విభగాల్లో రాష్ట్ర స్థాయిలో 3 ప్రథమ ర్యాంకులతో విశ్వం విద్యార్థులు విజయభేరీ మోగించారని తెలిపారు,గత 33 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసీ విశ్వనాథ్, కడప కార్పొరేటర్ శ్రీదేవి, ఒకేషనల్ రాష్ట్ర అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి, అప్పుస్మా నాయకులు బీ.రవీంద్రనాథ్ రెడ్డి,సుభాషిణి తదితరులు పాల్గొని సమాచార పత్రికను ఆవిష్కరించారు. ఈ పోటి పరీక్షలకు సంబంధించి మరింత సమాచారం కొరకు 8688888802 మరియు 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

శ్రీ ధర్మరాజ స్వామి ఆలయ చైర్మన్‌గా మరోసారి బొమ్మిడి

గూడూరులో నిరాడంబరంగా పాలకమండలి ప్రమాణ స్వీకారం - సగం మంది మహిళలకు అవకాశం

పట్టణ పెద్దల సహకారంతో బ్రహ్మోత్సవాలకు ముందడుగు వేస్తాం: బొమ్మిడి శ్రీనివాసులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో పురాతన చరిత్ర కలిగిన శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామి వారి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిరాడంబరంగా నిర్వహించారు. ఆలయంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 40 లక్షల రూపాయల వ్యయంతో గాలిగోపుర నిర్మాణం, భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో అనేక మార్పులు వంటి అంశాలతో పాటు, వైసీపీ పట్టణాధ్యక్షుడుగా బిసి వర్గానికి చెందిన నేత బొమ్మిడి శ్రీనివాసులు విశేష కృషి చేస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ సూచనలతో, పట్టణ పెద్దల సహకారంతో మరోసారి బొమ్మిడి శ్రీనివాసులు ధర్మరాజు స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1991- 92 మధ్యకాలంలో ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సారి అలాంటి ఉత్సవాలను నిర్వహించేందుకు పెద్దల సహకారంతో ముందుకు సాగాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో ఆలయ నిధులతో దుకాణ సముదాయాన్ని నిర్మించారు. తాజాగా 40 లక్షల వ్యయంతో గాలి గోపుర నిర్మాణం పూర్తి చేశారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భాగంగా పాలక మండలిలో కూడా సగం మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు పుర ప్రముఖుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మరోసారి సేవ చేసుకునేందుకు ఆలయ పాలకమండలి చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా కేంద్ర పాలక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ, నాయకులు కోడూరు మీరా రెడ్డి, నాశిన నాగులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పుర ప్రముఖుల సమన్వయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానం నూతన పాలక మండలికి పాలక మండలి చైర్మన్ గా బొమ్మిడి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా గుబ్బా నరసింహారావు, దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, మందిపాటి శ్రీనివాసులు, శోధింబాక సంపూర్ణ, రాపూరు శాంతి, కుడుముల శ్రీవాణి, బండి విజయ, పల్లం వెంకటరత్నమ్మను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈఓ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

సొమ్ము స్వాహా కేసులో ఏజెన్సీ నిర్వాహకుడు అరెస్టు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం ఆరూరు గ్రామానికి సమీపంలో నడుస్తున్న డైకి అల్యూమినియం కర్మాగారంలో పనిచేస్తున్న పలువురు కార్మికుల పీఎఫ్,ఈఎస్ఐ సొమ్ము స్వాహా కేసులో సంబంధిత ఏజెన్సీ నిర్వాహకుడు,నిందితుడు ప్రసాద్(26)ను శ్రీసిటీ పోలీసులు అరెస్టు చేశారు.శ్రీసిటీ సీఐ భాస్కర్ కథనం మేరకు వివరాలు ఇలా.ఆరూరు గ్రామానికి సమీపంలో డైకి అల్యూమినియం కంపెనీ నడుస్తోంది.ఈ నేపథ్యంలో చెరివిలో కొనసాగుతున్న ఎంఎంఎస్ మ్యాన్ పవర్ ఏజెన్సీ నుంచి డైకి కంపెనీ యాజమాన్యం పలువురు కార్మికులను కాంట్రాక్టు పద్ధతిపై పనిలోకి తీసుకున్నారు.ఈ క్రమంలో కార్మికులకు సంబంధించిన నెలసరి వేతనాలను కంపెనీ యాజమాన్యం మ్యాన్ పవర్ ఏజెన్సీ ద్వారా చెల్లిస్తోంది.అయితే ఇందులో కార్మికుల నెలసరి వేతనం నుంచి మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులు కొంత సొమ్మును పిఎఫ్,ఈఎస్ఐ కి చెల్లించాల్సి ఉంది.కానీ చెరివి కేంద్రంగా నడుస్తున్న ఎంఎంఎస్ ఏజెన్సీ పిఎఫ్,ఈఎస్ఐకి జమ చేయలేదని కొందరు కార్మికులు డైకి కంపెనీ హెచ్ఆర్ తాజారఫీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హెచ్ ఆర్ తాజా రఫీ గత నెల 22వ తేదీన శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో శ్రీ సిటీ డిఎస్పి పైడేశ్వరరావు సూచన మేరకు శ్రీసిటీ సిఐ భాస్కర్ దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో ఒక ఏడాది పాటు కార్మికులకు సంబంధించిన పీఎఫ్,ఈఎస్ఐ సొమ్ము 35 లక్షల రూపాయల వరకు సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాకుడు ప్రసాద్ స్వాహా చేసినట్లు విచారణలో తేలింది.దీంతో మ్యాన్ పవర్ ఏజెన్సీ ఎంఎంఎస్ నిర్వాహకుడు ప్రసాదను శుక్రవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తదనంతరం శనివారం నిందితున్ని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు శ్రీసిటీ ఎస్ఐ శ్రీకాంత్ చెప్పారు.కాగా శ్రీసిటీలో దాదాపు 200 కు పైనే వివిధ పరిశ్రమలు నడుస్తున్నాయి.ఇందుకు సంబంధించి పలు మ్యాన్ పవర్ ఏజెన్సీ కూడా నడుస్తోంది.అయితే కార్మికుల సంబంధించిన పిఎఫ్,ఈఎస్ఐ సొమ్ము సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులు సక్రమంగా చెల్లిస్తున్నారా లేదా అన్న దానిపై ఇటు శ్రీసిటీ పోలీసులు,అటు కార్మిక శాఖ అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని కార్మికుల పలువురు భావిస్తున్నారు.అదే సమయంలో ఈ ప్రాంతంలో కొనసాగుతున్న మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులతో పోలీసులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తిరుమలలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలో శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు.ఐదేళ్లలోపు పిల్లలకు మార్చి 3వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమల లోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. దీనిపై అవగాహన కల్పించేందుకు అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసు మకుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డిఈవో డా. భాస్కర్‌రెడ్డి, హెడ్ నర్సు శ్రీమతి సావిత్రమ్మ, ఇతర ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం నాలుగవ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలంలో1,166 సంఘాలకు చెందిన 10, 990 మంది సభ్యులకు రూ.10.63కోట్లు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మిద్దెల హరి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదరెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు వయ్యాల క్రిష్ణారెడ్డి, ఎంపీడీవో పఠాన్ రఫీ ఖాన్,ఏపీఎం మునెయ్య,సర్పంచులు,ఎంపీటీసీలు సిసిలు, యం.యస్. లీడర్లు, వీఓ లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు వేయకుండా అడ్డగింత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేదల దాహార్తి తీర్చడానికి తెలుగుదేశం నేతలు తాగునీటి బోరు వేయిస్తుండగా శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు అడ్డుకున్న సంఘటన శనివారం శ్రీకాళహస్తి మండలం వేడాం గిరిజన కాలనీలో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వేడాం గిరిజన కాలనీలో చాలా కాలంగా తాగునీటి సమస్య ఉంది. గిరిజనులు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య గురించి స్థానిక గిరిజనులు ఇటీవల తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి తెలియచేశారు. దీంతో ఆయన తాగునీటి సమస్య తీర్చాలనుకున్నారు. ఇందులో భాగంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ వేడాం గిరిజన కాలనీ వద్దకు వెళ్లి తమ సొంత సొమ్ముతో బోరు వేయించడానికి కొబ్బరికాయ కొట్టారు. ఆ తరువాత బోరు వేస్తుండగా అధికార పార్టీ నేతలు ముక్కంటి ఆలయ అధికారులను పంపి అడ్డుకున్నారు. ఈ విషయమై టీడీపీ నేతలు మాట్లాడుతూ...ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆలయ అధికారులను పంపి బోరు వేయరాదని అని చెప్పి అడ్డుకకోవడం బాధాకరమన్నారు. ప్రజలు ఇది గమనించాలని వారు కోరారు.

విద్యార్థులు స్థానిక ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- డాక్టర్.మధుసూదన వర్మ

విశాలాంధ్ర - నాయుడుపేట :నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం ఫార్మసిటికల్ రంగంలో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల మైక్రోబాదయాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలి నందు ఉన్న ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ అరబిందో ఫార్మా లిమిటెడ్ కు సంబంధించిన క్వాలిటీ కంట్రోల్ వైస్ ప్రెసిడెంట్ వి.సీతారాం, హెచ్.ఆర్. జనరల్ మేనేజర్ వై.గౌరీపరమేశ్వర్ విద్యార్థులకు ఫార్మసిటికల్ రంగం గురించి వివరించారు.ఫార్మసిటికల్ రంగాలు వివిధ రకాల కోర్సులు, వాటికి సంబంధించిన ఉద్యోగ అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ నైపుణ్యాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు.సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ వర్మ మాట్లాడుతూ, విద్యార్థులు స్థానికంగా అందుబాటులో ఉండే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమం కన్వీనర్ మైక్రో బయాలజీ అధ్యాపకులు డాక్టర్ మక్సుద్ అహ్మద్, డిగ్రీ కోర్సులో గల ఇంటర్నెషిప్ ఆవశ్యకతను, దాని ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ ఇంటర్నెషిప్ లోని అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ కుమారి కళాశాల ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ శ్రీహరిరెడ్డి, సైన్స్ అధ్యాపకులు డాక్టర్ సుజన, శ్రీమతి యశోద, గోపాలకృష్ణ, రామచంద్ర, విజయ్ కుమార్ విద్యార్థులకు ఫార్మాసిటికల్ రంగంకి సంబంధించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అరబిందో ఫార్మా సిటికల్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్యాంకు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : బ్యాంకులో జరిగే ఆర్థిక లావాదేవీలు, నగదు డిపాజిట్, ఋణాలు వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రోహిత్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఫైనాన్సియల్ లిటరసీ వారోత్సవాలలో భాగంగా చిత్తూరు జిల్లా లీడ్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరిష్ ఆధ్వర్యంలో ఆర్థిక వనరులపై అవగాహన కల్పించే క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులుకు 5 టీమ్ లుగా విభజించి క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచినా వారికి బ్యాంక్ మేనేజర్ రోహిత్ చేతుల మీదుగా వరుసగా మొదటి బహుమతి గా రూ.4 వేలు, రెండవ బహువతి గా రూ.3 వేలు, మూడవ బహుమతిగా రూ.2 వేలు, మిగిలిన టీవ్ లకు రూ.500 లెక్కన నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అన్ని వర్గాలకు, అన్ని రంగాల వారికి ఉపయోగపడే వనరుగా అభివృద్ధి చెందుతున్నదని, నగదు రహిత లావాదేవీలు సైతం బ్యాంకు నుంచే జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలసుబ్రమణ్యం అచారి, సుబ్బారావు, హరిబాబు, కార్తిక్, జోగి ప్రసాద్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు, లారీ ఢీ

30 మందికి గాయాలు - ముగ్గురి పరిస్థితి విషమం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: బస్సు, లారీ ఎదురెదురు ఢీకొన్న సంఘటనలో 30 మంది ప్రయాణీకులకు గాయాలైన సంఘటన తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చవటకండ్రిగ సమీపంలో నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పెళ్లకూరు పోలీసుల కథనం మేరకు వివరాల్లోకి పోతే.. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు నుంచి తిరుపతికి 40 మంది ప్రయాణికులతో ఆర్టీసీ బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో పెళ్లకూరు మండలం చవటకండ్రిగ గ్రామం సమీపంలో తిరుపతి నుంచి నెల్లూరు వైపుగా వెళ్తున్న లారీ ఎదురుగా ఢీకొంది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. మరో 10 మంది ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు క్షతగాత్రులనంతా 108 సాయంతో చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. పెళ్ళకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ జిగ్ జాగ్ గా లారీని నడపడంతో ప్రమాదం జరిగిందనీ, బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణీకులు ప్రాణాలతో బయట పడ్డారని కండక్టర్ తెలిపారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మ వారిని నగర మేయర్ డాక్టర్ శిరీష యాదవ్ దం పతులు, వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ యాదవ్ శనివారం దర్శించుకున్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పట్నూలువీధిలో వెలసిన శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం అమ్మ వారిని నగర మేయర్ డాక్టర్ శిరీష దంపతులు దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ వారు మేయర్ దంపతులకు ఘనస్వాగ తం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తులను ఆకట్టుకుంటున్న ఏకాపాద మూర్తి

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం నగరి మున్సిపల్ పరిదిలో నున్న కీళపట్టు గ్రామంలో వెలసి వున్న శ్రీ త్రిపుర సుందరి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ ఆవరణలో (కొనేరులో) 08 మార్చి 2024 శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు పురష్కరించుకుని ప్రతి సంవత్సరం స్వామి వారి విన్నూత రూపాలు చేయడం పరిపాటి. ఈ సంవత్సరం 9 అడుగుల ఎత్తు ఉన్న ఏకపాద మూర్తి ప్రతిమ , అఘోరులు శివుని విగ్రహం ముందు తపస్సు చేస్తున్న ప్రతిమలు భక్తులకు ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఈ విగ్రహాన్ని భక్తుడు గణేష్ అతనితో పాటు యువకులు నెలపాటు శ్రమించి తయారు చేశారు శివుడు ముందు తపస్సు చేసిన అఘోరులు బ్రహ్మ, విష్ణు, శివుడు ఒక్కటే అని చెప్పెలా శివుడు ఏకపాదంలో మూడు రూపాలు దరించి సాక్షాత్కరించడం ఏకపాద మూర్తి అవతారమని ఆలయ నిర్వహకులు జలగండ సుబ్రహ్మణ్యం తెలిపారు. శివుడు ఆకారమునకు రుద్రాక్ష ములను , విష్ణు ఆకారమునకు తులసి పూసలు ,బ్రహ్మ ఆకారమునకు తామర గింజలు వాడినట్లు తదితరులు తెలిపారు.

ఈ- పంట నమోదు - సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు డివిజన్ పరిధిలోని 7 మండలాల లోని రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు సాగు చేసిన పంటల వివరాలు ఆయా ఆర్బికేలలోని నోటిసు బోర్డులలో ప్రచురించినట్లు పలమనేరు ఏడి ఏ అన్నపూర్ణ దేవి తెలిపారు.పలమనేరు డివిజన్ పరిధిలో 7760 మంది రైతులకు గాను 12846 ఎకరాల్లో ఈ - పంట నమోదు చేశారన్నారు. రైతుల జాబితాలో ఏలాంటి పొరపాట్లు ఉన్నా ఈ నెల 5 లోపు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదే విధముగా స్థానిక ప్రజాప్రతినిధులు, రైతుల అధ్వర్యంలో ప్రతి రైతుభరోసా కేంద్రం లోనూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు . రైతులందరూ ఈ లిస్ట్ లో వారి వారి పేర్లు మరియు వారు వేసిన పంట, విస్తీర్ణం అన్ని పరిశీలించుకుని ఈనెల 3వ తేది సాయం త్రంలోపు ఏదైనా తప్పులు ఉంటే గ్రీవెన్స్ రైతుభరోసా సిబ్బంది కి ఇవ్వాలన్నారు. వాటిని మార్చి 5వ తారిఖున వ్యవసాయాధికారి, తహసిల్దా పరిశిలించి అభ్యంతరాలు సరైనవి అయినచో వాటిని పరిష్కరించి ఆన్లైన్ చేయడం జరుగుతుందనీ కావున ప్రతీ రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

రాజనాల మహత్యం-పోయిన కమ్మలు దొరికాయి

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని సత్యప్రమాణాలకు నిలయమైన రాజ వాలబండ ఆంజనేయస్వామి మహత్యం తో పుంగనూరు మండలం,పాళెంపల్లి గ్రామ పంచాయతీ వేపమానుపల్లి కి చెందిన రెడ్డెప్ప కుమారుడు శంకరప్ప ఇంట్లో దొంగిలించబడిన 15 గ్రాముల బంగారు కమ్మలు రాజనాల బండ పై ప్రమాణం చేయడం తో స్వామివారి సన్నిధిలో బయట పడ్డాయి.ఏదైనా వస్తువులు పోతే ఇక్కడ ప్రమాణకాలు చేయడం ఆనవాయితీ.ఇక్కడ ప్రమాణం చేయడానికి వచ్చి అపద్దపు ప్రమాణం చేయడం వలన ఎందరో ఎన్నో ఇబ్బందులు పడ్డారని స్థల పురాణం చెబుతుంది.

ఈ నెల 8న మహిళా సదస్సు

విశాలాంధ్ర - గంగవరం :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీ శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి, జాయినింగ్ ఏ డాట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా కళామందిరంలో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్య క్షులు పి. తులసినాధం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

ఆడబిడ్డకు న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడు

వైయస్ సునీత న్యాయ పోరాటానికి అందరూ మద్దతు తెలపాలి

మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అక్క చెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ప్రశ్నించారు. పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివేక హత్య కేసులో జగన్ రెడ్డి పాత్ర పై విచారణ జరగాలని రాజకీయ లబ్ధి కోసమే వైఎస్ వివేకానంద రెడ్డిని హతమార్చడం జరిగిందనే విషయం జగమెరిగిన సత్యం అన్నారు. సిబిఐ విచారణ పిటిషన్ వేస్తానని వైఎస్ సునీత అంటే జగన్ ఎందుకు ఆపారో ఆయన సమాధానం చెప్పాలన్నారు. తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్మోహన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాల్సిన ఆవశ్యం ఉందన్నారు. వివేకానంద రెడ్డిని చంపిన వారిని మంచికి చెడుకు అర్థం లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని, విలువలు, విశ్వసనీత మాట తప్పను మడమతిప్పను లాంటి డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా ఇలాంటి సంఘటనలను అందరూ ఖండించాలని వైఎస్ సునీత తెలిపినట్లు జగన్ ఓడించడంతో పాటు ఆమె చేస్తున్న న్యాయ పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

పలమనేరు డివిజన్‌లో 30 యాక్టు అమలు : డిఎస్‌పి

విశాలాంధ్ర - పలమనేరు : శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్.పి జాషువా అదేశాలు మేరకు పలమనేరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మార్చి 01వ తేది నుండి 31వ తేది వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పలమనేరు డి.ఎస్.పి సి .మహేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు ఊరేగింపులు నిర్వహించకూడదన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 10 పోలీస్ స్టేషన్ లు అనగా పలమనేరు అర్బన్ పోలీసు స్టేషను, గంగవరం అర్బన్ పోలీసు స్టేషను, బంగారుపాలెం అర్బన్ పోలీసు స్టేషను, పుంగనూరు అర్బన్ పోలీసు స్టేషన్, వి.కోట అర్బన్ పోలీసు స్టేషను, బైరెడ్డిపల్లి పోలీసుస్టేషను,పంజాణి పోలీసు స్టేషను, చౌడేపల్లి పోలీసు స్టేషను,సోమల పోలీసు స్టేషను, సదుం పోలీసు స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పలమనేరు సి ఐ చంద్రశేఖర్,గంగవరం సి ఐ లు చిన్న గోవిందు,కృష్ణ మోహన్ లు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అధికారులు మండల పర్యటన

విశాలాంధ్ర-చౌడేపల్లి : సమగ్ర శిక్షా రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి అబ్దుల్ ఘని మరియు చిత్తూరు జిల్లా సమగ్ర శిక్షాఐ.ఐ.ఈ కో ఆర్డినేటర్ ప్రభాకర్ వర్మ సహిత విధ్యకు సంబందించి ఇంటివద్దనే విద్య లో భాగంగా పట్టణం లో షారుఖ్ తల్లిదండ్రులను కలవడం జరిగింది.ఈ సందర్భముగా ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలియజేశారు.తదుపరి మండల విద్యాశాఖ కార్యాలయం ను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం.ఈ.ఓ 1 కేశవరెడ్డి,ఎం.ఈ.ఓ 2 తిరుమలమ్మ ఐ.ఈ రీసోర్స్ పర్సన్స్ గంగాధర్,రామ్మోహన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్త కథనానికి స్పందించిన సివిల్ సప్లై డిఎం

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవారిసత్రం మండలంలోని కలాల్లో ధాన్యం అనే వార్త విశాలాంధ్రలో శుక్రవారం ప్రచురితమైన విషయం తెలిసినదే. ఈ వార్తకు స్పందించిన తిరుపతి సివిల్ సప్లై డిఎం సుమతి మండల వ్యవసాయ అధికారులతో చర్చలు చేసి నివేదికను పంపించారు. ప్రభుత్వం ధర కన్నా బయట మార్కెట్లలలో అధిక ధరలు ఉన్నాయని అందుకే దాని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదన్నారు. రైతులు ఎవరైనా ధ్యానం కొనుగోలు కేంద్రాలు కావాలంటే వెంటనే ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

బలవంతపు కేసులపై తిరుపతి ఎస్‌పికి జనసేన వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలీసులు వైసీపీ పార్టీ వైపు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని తిరుపతి ఎస్పీ మల్లికా గర్గ్‌ని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలీసులు వైసీపీ పార్టీ వైపు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తీరు ఎస్పికి వివరించామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలో ఉన్న క్రియాశీల కార్యకర్తలను బలవంతంగా పోలీస్ స్టేషన్ కి పిలిపించి రౌడీ షీటర్, బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తున్న విషయాన్ని ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి వివరించామని తెలియజేశారు. ఇది వరకే వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ప్రోద్భలంతో వినుత కోటా పై, భర్త కోటా చంద్రబాబు పై అక్రమంగా 15 కేసులు పెట్టడాన్ని ఎస్పీ కి వివరించామన్నారు. ప్రజల కోసం శాంతియుతంగా నిరసనలు చెయ్యడానికి నియోజకవర్గంలో పోలీసులు అనుమతులు ఇవ్వకుండా అధికార వైసీపీ పార్టీ కి కొమ్ముకాస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వెళ్ళే ప్రజల పట్ల, ప్రతిపక్ష పార్టీ నాయకుల పట్ల పోలీస్ లు అమానుషంగా ప్రవర్తిస్తూ సభ్య సమాజం తలదించుకునేలా అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని చెప్పారు. నూతన ఎస్పీ నాయకత్వంలో అయినా పోలీసులు నిష్పక్షపాతంగా ప్రజల కోసం పని చేయాలని, ప్రతిపక్ష పార్టీల పట్ల కూడా సమదృష్టితో వ్యవహరించాలని కోరారు. రాజ్యాంగ బద్దంగా , ప్రజాస్వామ్య పద్ధతిలో జనసేన పార్టీ తలపట్టే ర్యాలీ లకి, కార్యక్రమాలకి ఆటంకాలు లేకుండా అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగిందని వినుత తెలిపారు. అన్ని విషయాలు క్షుణ్ణంగా విన్న ఎస్పీ మల్లికా గర్గ్ గతంలో జరిగిన సంఘటనలు తన దృష్టిలో లేవని, ఇక మీదట ఎస్పీ నాయకత్వంలో శాంతి భద్రతలు కపాడుతామని, ఎలాంటి ప్రలోభాలకు స్థానిక పోలీసులు లొంగకుండా న్యాయబద్దంగా వ్యవహరించేలా చర్యలు తీసుకుంటామని, ఎలాంటి సంఘటనలు ఎదురైనా నేరుగా తన దృష్టికి తేవాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట గణేష్, పేట చంద్ర శేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ నాయకులు వాకాటి బాలాజీ, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, నగరం భాస్కర బాబు, రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగుడుపల్లిలో చెవిరెడ్డి కుటుబానికే మా మద్దతు

విశాలాంధ్ర - చంద్రగిరి: "జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ తోరణాలు కనిపిస్తున్నాయి గత ఐదేళ్ళలో ఏ ప్రభుత్వం అందించని పథకాల ద్వారా జగనన్న తమ కుటుంబాలను ఆదుకున్నారు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారు. అలాంటి మా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మేమే ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చంద్రగిరి మండలం గంగుడుపల్లి ప్రజలు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కి హామీ ఇచ్చారు."చంద్రగిరి మండలం గంగుడుపల్లి పంచాయితీ గంగుడు పల్లి, దళితవాడ, ఎర్రగుంట, శ్రీహరినగర్, మండపంపల్లి గ్రామాలలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా సమయంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు మమల్ని ఎంతగానో ఆదుకున్నారని, జగనన్న సంక్షేమ పథకాలతో మేము లక్షాధికారులైనందున మా మద్దతు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికే అంటూ గంగుడుపల్లి మహిళలు స్పష్టం చేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులు పూలవర్షం కురిపించారు. తండ్రికి తగ్గ తనయుడుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జనం ముందుకు వచ్చారని, ఆయనను గెలిపించుకుంటే తమకే మంచి జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా కష్టమొచ్చినా పండగొచ్చిన ఎలాంటి ఆపద వచ్చినా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్న హర్షిత్ రెడ్డి మాటలకు గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. కరోన సమయంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కూరగాయలు, సి విటమిన్ టాబ్లెట్లు, నిత్యవసర వస్తువులు, ఆనందయ్య మందు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదుకున్నారని,

తమ కుటుంబ సభ్యుల కంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను ఎక్కువగా చూసుకుంటున్నారని గుర్తు చేసుకున్నారు. 7 కోట్లతో గంగుడుపల్లి పంచాయతీ అభివృద్ధి.గంగుడుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏడు కోట్ల రూపాయలతో గత నాలుగున్నర సంవత్సరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. సిసి రోడ్లు, సచివాలయ భవనం, రైతు భరోసా భవనం, హెల్త్ క్లినిక్ భవనాలను ఏర్పాటు చేశామన్నారు. చంద్రగిరి మండలంలో ఎక్కువగా నిధులు కేటాయించిన గంగుడుపల్లి పంచాయతీ ప్రతి వీధి, మట్టి రోడ్లను సైతం సీసీ రోడ్లుగా అభివృద్ధిని చేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, సర్పంచ్ ధర్మారెడ్డి, పంచాయతీ పార్టీ కన్వీనర్ అచ్చుత రెడ్డి, నాయకులు క్రాంతికుమార్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, రూపసుందర్ రెడ్డి, కె.ఆర్. గంగిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

7న మనువాదం ,దళితులు, భారత రాజ్యాంగంపై సదస్సును

జయప్రదం చేయండి

విశాలాంధ్ర- తిరుపతి: మనువాదం , దళితులు, భారత రాజ్యాంగం అనే అంశంపై బైరాగి పట్టేడలోని ఎస్టియు భవన్‌లో సదస్సు నిర్వహించారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్యలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తికావస్తున్న దళితులకు ఆశించినంత న్యాయం జరగలేదు, అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ, నిత్యం దళితుల మీద దాడులు జరుగుతున్నాయి, మహిళల పై అత్యాచారాలు, దళితులపై దాడులు నిత్య కృత్యం వ్యక్తం అయ్యాయని ఆవేదన చెందారు బిజెపి ప్రభుత్వం దళితులను మరల పూర్వ రంగములోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నది, అందులో భాగమే 2024లో మేము అధికారం లోకి వస్తే మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తామని బాహుట ంగానే ప్రకటనలు చేస్తున్నారు. ఈనెల 7 తారీఖున మనువాదం దళితులు భారత రాజ్యాంగం అనే అంశం మీద సెమినార్ జరుగు తున్నది.ఈ సెమినార్ మేధావులు,దళిత,వామపక్షవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శివారెడ్డి, అభ్యు దయ వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ గురవయ్య , డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బి.నాగభూషణం, నాయకులు బండి చలపతి, ఉదయ్, జె.నాగరాజు, నవీన్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కులాన్ని, బంధుత్వాన్ని చూసి కాదు

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి

40 ఏళ్ళ "త్రాగునీటి సమస్య"కు శాశ్వత పరిష్కారం

- మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి రూరల్ మండలంలో దామరపాకం పంచాయతీలో "గడప గడపకు మన ప్రభుత్వం" పథకం ద్వారా 10.80 లక్షల రూపాయలతో నిర్మించిన ఎనిమిది సి.సి. రోడ్లకు శనివారం నాడు మంత్రి ఆర్.కె.రోజా ప్రారంభోత్సవం చేశారు.నగరి . నింద్ర మండలాలకు చెందిన దామరపాకం, బుగ్గ అగ్రహారం, డి అగరం, నంబాకం, సియన్ కండ్రిగ తదితర 5 పంచాయతీలకు చెందిన 16 గ్రామాలకు త్రాగునీరు అందిచే పైప్ లైన్ కు ప్రారంభించారు బుగ్గ అగ్రహారం నుంచి 12 మీటర్ల పొడవున 67.82 లక్షల రూపాయల వ్యయంతో ఈ పైప్ లైన్లను ఏర్పాటు చేశారు 16 గ్రామాల్లో 40 ఏండ్లుగా ఉన్న త్రాగునీటి సమస్యకు శాస్వత పరిష్కారం చూపిన మంత్రి రోజమ్మ కృషిపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ గ్రామాల ప్రజలందరూ మంత్రిని ఘనంగా సన్మానించారు ఈ సంధర్భంగా మంత్రి రోజమ్మ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారి సంక్షేమానికి కృషిచేయడం అనే అజెండాతోనే జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.తామరపాకంలోనే 85 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ సచివాలయం, రైతుబరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలను నిర్మించి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకొచ్చామని అన్నారు.ఒక్క దామర పాకం పంచాయతీలోనే రూ. 1.68 కోట్ల సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, అన్నీ నేరుగా మహిళల ఖాతాలోనే పడ్డాయని అన్నారు. మహిళలు బాగుంటేనే ఇల్లు బాగుంటుంది, ఊరు బాగుంటుంది, రాష్ట్రం బాగుంటుంది, దేశం బాగుంటుంది.. అని నమ్మిన వ్యక్తి జగనన్న అందుకే ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరుమీదనే ఇస్తున్నారని అన్నారు.50 శాతం పదవులు, పనులు మహిళలకి ఇస్తూ మహిళా సాదికారతకు కృషిచేసిన ఏకైక సియం జగనన్నే అని కొనియాడారు .గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ ఇండ్లకే వచ్చి, ఊర్లలో ఉన్న రోడ్డు, కాలువలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించా మని ఇలా ఎప్పుడూ, ఏప్రభుత్వం చేయడం గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు.మీ గ్రామాలు జగనన్న ప్రభుత్వం రాకముందు ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా అభివృద్ధి చెంది ఉందో చూడండి! అభివృద్ధిని చూసి ఓటేయండి అని పిలుపునిచ్చారు. గ్రామంలో వైస్సార్ విగ్రహాన్ని మంత్రి రోజమ్మ ఆవిష్కరించారుఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి ఆర్.కె.రోజా గారికి ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై ....

యోగనరసింహుడి అలంకారంలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన శనివారం ఉదయం 8 గంటలకు అనంతతేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగి భక్తులును కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఐజేయూ జాతీయ అధ్యక్షునికి సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఐజేయూ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డిని తిరుపతి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అండ్ ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఎం.ప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈమేరకు మహారాష్ట్రలోని షిరిడీలో జరుగుతున్న జాతీయ సమావేశాల్లో ప్రసాద్ రెడ్డి పాల్గొని అనేక జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టుల పని ప్రాంతాల్లో భద్రతకు పటిష్ట చట్టం తెచ్చేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని విన్నవించారు. అలాగే జర్నలిస్టులకు కనీస వేతనాలు అందేలా, అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని కోరుతూ పలు అంశాలను సమావేశం దృష్టికి తెచ్చారు. కాగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డికి తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. శాలువాలు కప్పి సన్మానం చేశారు.

సూర్య, చంద్రప్రభ వాహనాల్లో

కపిలేశ్వరుని కటాక్షం

- కపిలతీర్థంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీకి అనుబంధంగా తిరుపతిలో నిర్వహణ జరుగుతున్న శ్రీ కపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం ఉదయం శ్రీ కపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహానంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.చీకటిని ఛేదించి లోకానికి వెలుగు ప్రసాదించేవాడు సూర్యుడు. సూర్యుని ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మయామోహాందకారాన్ని తొలగించే సోమస్కందమూర్తి, భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తున్నారు. అలాగే రాత్రి వేళ చంద్ర భగవానుడు వెలుగుతో పాటు చల్లని హాయిని కల్పిస్తూ భక్తులకు అనుగ్రహం చేస్తున్నాడు. అంతటి మహాత్మ్యం కలిగిన చంద్రుని వాహనంగా కపిలే శ్వరుడు భక్తులను కటాక్షించి మోక్షం ఇచ్చాడు. అనంతరం స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. శ్రీ స్కోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

కలెక్టర్ నేతృత్వంలో రాజకీయ నాయకులకు

ఈవీఎంల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: భారత ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంల పనితీరుపై తిరుపతి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే నామినేషన్ ప్రక్రియ మార్గదర్శక ప్రణాలికపై, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సి-విజిల్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాలపై కలెక్టర్ డాక్టర్ లక్ష్మి శ నేతృత్వంలో శనివారం అవగాహన కల్పించారు. అలాగే పోలింగ్ కేంద్రాల మార్పులు, ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు తదితరాలపై కూడా వివరించి నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా ఎన్నికల అధికారి హెూదాలో కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈఆర్ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై, ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 లో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంకు అకౌంట్, చెక్ బుక్ లను నామినేషన్ వేసే ముందు రోజు లోపు తప్పక కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో 61 పోలింగ్ స్థానాల మార్పునకు, 80 పోలింగ్ కేంద్రాల పేరు విధానం మార్పు, ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు 6 కోసం చీఫ్ ఎలెక్టోరల్ అధికారి కార్యాలయంకు ఆమోదం కోసం పంపనున్నట్లు తెలిపారు. హెూమ్ ఓటింగ్ కు వయసు 85 సం. లకు పై బడిన, పోలింగ్ కేంద్రాలకు రాలేని వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో సీజర్ చేసిన డబ్బు తదితరాల వాటి వివరాలను ఒకే కామన్ యాప్ ఈఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) లో సంబంధిత శాఖలు నమోదు చేయాలన్నారు. ఈఎస్ఎంఎస్ అంశంపై, సి-విజిల్, ఈవిఎం వాడకం పై సంబంధిత నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సి-విజిల్ యాప్ ఎవరైనా వారి మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకుని ఏదేని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై టెక్స్ట్, దృశ్య, శ్రవణ విధానంలో కంప్లైంట్ చేయవచ్చుని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు అదితి సింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, చంద్ర ముని, కోదండ రామిరెడ్డి, అదనపు ఎస్పీ రాజేంద్ర, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, ఎన్ఐసి అదనపు డిఐఓ వేంకటేశ్వర రావు, ఎస్డిసి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సి-విజిల్ నోడల్ అధికారి ప్రసాద రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.